



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు 11


కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి
## దిక్కెవ్వరు.... ?

- సెలవులలో డిప్యూటీ సిటి ప్లానర్
- సైట్ విజిలతో బీజీగా టీపీఎస్
- ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం
- సిబ్బంది ఇష్టారాజ్యం
- అక్రమ నిర్మాణాల జోరు
- దండుకుంటున్న దళారులు






కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి రావల్సిన సొమ్ము సిబ్బంది స్వాహా చేస్తు న్నారు. అక్రమ నిర్మాణ దారులకు అండగా నిలుస్తూ అందిన కాడికి దండు కుంటు న్నారనే విమర్శలు కాప్రా సర్కిల్ లో జోరుగా వినిపిస్తు న్నారు. ఇందుకు గత కొంత కాలంగా పట్టణ ప్రణాళిక విభాగం డిప్యూటీ సీటీప్లానర్ కృష్ణ మోహన్ సెలవుపై వెళ్లాగా , టీపీఎస్ సైట్ల విజిట్ పేరుతో బీజీగా మారడంతో ప్లానింగ్ విభాగంలో అధికారులు అందుబాటులో లేక పలు ఫిర్యాదులపై వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. మిగతా 3లో

రాబోయే ఎన్నికల్లో
## గులాబీ జెండా ఎగరడం ఖాయం





– ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కొంపల్లి, మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఉద్ఘాటించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో గురువారం ఛలో వరంగల్ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంఛార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై మిగతా 3లో

## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

- రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి
- పోలింగ్ పి.ఓ లు, ఏపిఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్ లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం
- కౌంటింగ్ సూపర్ వైజర్స్, అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వర్తించాలని, ఎలాంటి పొర పాట్లకు తావివ్వరాదని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి పోలింగ్, కౌంటింగ్ అధి కారులకు సూచించారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, అసి స్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జ ర్వర్లు, ఓపిఓలకు మిగతా 3లో

## ట్రంక్ లైన్ పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ స్వాతి రెసిడెన్సీ దగ్గర నిలిచిపోయిన పనులను గురువారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి ఈ డ్రైన్స్ వెళుతున్న నేపథ్యంలో ఆ ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మిస్తుండగా, ఈ నిర్మాణానికి చుట్టుపక్కల కాలనీల ప్రజల యొక్క సహాయ, సహకారాలు అందించాలని కోరారు. మిగతా 3లో

# కాలేయ –ఊపిరితిత్తులు ఇతర అవయవాలతో బాధపడుతున్న బాలుడికి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను చేసిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కాలేయ వ్యాధి–ఊపిరితిత్తులు ఇతర అవయవాలతో బాధపడుతున్న14ఏళ్ళ బాలుడికి సాధ్యంకాని శస్త్ర చికిత్సను సుసాధ్యంచేసి, కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను ఎంతో దిగ్విజయంగా నిర్వహించిన వైద్య రంగంలో సరికొత్త రికార్డును మరోసారి ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు తమ సత్తాను చాటిచెప్పారు. ఈ బాలుడి శస్త్ర చికిత్సను ఉస్మానియా వైద్యులు ఓ సవాల్గా తీసుకుని, ప్రధానంగా సర్జికల్,గ్యాస్ట్రో ఏంటరాలజీ విభాగం వైద్యులు బాలుడి తల్లినుంచి సేకరించిన కాలేయాన్ని బాలుడికిక అమర్చి,బాలుడిని ప్రాణప్రాయస్థితినుంచి ఉస్మానియా వైద్యులు కాపాడారు. ఇదే బాలుడికి ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తే, సుమారు కోటి రూపాయలమేరకు ఖర్చు అయ్యే ఖరీదైన శస్త్ర చికిత్సను ఉస్మానియా ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించి,ఆ బాలుడికి పునర్ జన్మను ఉస్మానియా డాక్టర్లు ప్రసాదించినందుకు ఆ బాలుడి కుటుంబీకులు,బంధువులు,డాక్టర్ల బృందంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నెల రోజుల క్రితం ఉస్మానియా ఆసుపత్రి వైద్యుల సలహా మేరరు ఆసుపత్రిలో చేరిన ఆ బాలుడికి ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం అధిపతి డా. మధుసూదన్ ఈ బాలుడి కేసును సవాల్ తీసుకుని బాలుడికి వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రపంచంలోనే మొట్ట మొదటిసారిగా ఈ తరహాలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలుడు శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యంగా ఉన్నాడని డా. మధుసూదన్ తెలిపారు. వివిధ విభాగాల వైద్యుల సూచనలు,సలహాలను పరిగణలోకి తీసుకోవడంతో, ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నాడని, ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాలుడు అయినప్పటికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ మానవత్వంతో వెంటనే స్పందించి, తమ ఆసుపత్రి వైద్య నిపుణులద్వారా బాలుడికి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి,ఉస్మానియా ఆసుపత్రి ప్రతిష్టను మరింత ఇనుమడించేవిధంగా ఉస్మానియా వైద్యులు తవంవంతు కృషి చేశారు. గురువారం ఉదయం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలోని ఆడిటోరియం హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేస్ సహాయ్ బాలుడికి ఉస్మానియా ఆసుపత్రి వైద్య నిపుణులు నిర్వహించిన అరుదైన శస్త్ర చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను విలేకరులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా మచిలిపట్నంలోని రెడ్ల పాలెం గ్రామానికి చెందిన మన్మధారెడ్డి స్వాతిల దంపతులకు ఇద్దరు సంతానం కలిరు. వారిలో 9వ తరగతి చదువుతున్న జి. నిఖిల్రెడ్డి (14) లివర్ సమస్యతోపాటు ఇతర అవయవాల సమస్యలతో బాధపడుతున్నాడని ఆయన తెలిపారు. ఐదు నెలల క్రితం ఉస్మానియాలని గ్యాస్ట్రో ఏంట్రాలజీ విభాగంలో బాలుడి తల్లిదండ్రులు తమ ఆసుపత్రిలో బాలుడిని చేర్పించారని ఆయన పేర్కొన్నారు. సంబంధిత హెచ్.ఓ.డి. డా. మధుసూదన్ బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించగా, బాలుడికి కాలేయ మార్పిడి ఎంతో అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. అందుకు బాలుడి తల్లి తన కొడుకుకోసం తన కాలేయాన్ని ఇవ్వడానికి ముందుకురాగా, ఆమెనుంచి కొంతమేరకు కాలేయాన్ని సేకరించి సర్జికల గ్యాస్ట్రో ఏంట్రాలజీ,నెఫ్రాలజీ,అనస్థీషియా,కార్డియాలజీ వంటి విభాగల వైద్య బృందం సమన్వయంతో సుమారు 15 గంటలపాటు తమ డాక్టర్లు శ్రమించి, బాలుడికి శస్త్ర చికిత్సను దిగ్విజయంగా నిర్వహించారని ఆయన చెప్పారు. ప్రస్తుతం బాలుడి తల్లి, బాలుడుకూడ పూర్తిగా కోలుకోవడంతో,వారిద్దరిని ఆసుపత్రినుంచి డిశ్చార్జీ చేయడం జరిగిందని డా. రాకేష్ సహాయ్ తెలిపారు. అన్ని విభాగాల హెచ్.ఓ.డి.లందరు సమన్వయంతో ఈ అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించి, ఓ బాలుడికి పునర్ జన్మను ప్రసాదించడమేగాక, ఉస్మానియా ఆసుపత్రికి మరింత పేరు,ప్రఖ్యాతులను నిలబెట్టినందుకు ప్రత్యేకంగా వైద్య బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఈసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ తెలిపారు.



# ‘కల్పనా కళానికేతన్’ పద్య నాటకోత్సవం!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర నాటకరంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో కల్పన కళానికేతన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి,హనుమాన్ జయంతి సందర్భంగా పద్యనాటకోత్సవం త్యాగరాయగానసభలో వైభవంగా జరిగింది. శ్రీకృష్ణ రాయబారంలో కర్ణసందేశం,సత్యహరిశ్చంద్రీయమ్ పద్యనాటకంలో కాటి దృశ్యం–లను ప్రదర్శించారు. పెద్దూరి వేదవ్యాస వెంకటేశం –శ్రీకృష్ణుడు, దొంతి జంగయ్యగౌడ్–కర్ణుడు, సత్యహరిశ్చంద్రుడు–జటగోని శ్రీనివాస్లు తమ నటనా ప్రతిభతో సమ్మోహనపరిచారు. ఎన్.భాస్కర్రావు సంగీతం,బి.పరమేశ్ మేకప్ ఆహార్యం అందించారు.కల్పనాకళానికేతన్ అధ్యక్షులు దొంతి జంగయ్యగౌడ్(తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కార గ్రహీత) కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. రిటైర్డ్ జిల్లా జడ్జి నాగమారుతి శర్మ, రసమయి సంస్థ అధ్యక్షులు ఎంకే రాము, న్యాయవాది పి.శ్రీనివాసరావు,గాయకుడు అయోధ్యరామయ్యలు అతిథులుగా హాజరై నటులను, నిర్వాహకుడు దొంతిని అభినందించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ :వరంగల్లో ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పార్టీ విప్, ఏమ్మెల్యే కేపీ వివేకానంద పిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించి గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సన్నాహక సమావేశ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ విప్, ఏమ్మెల్యే కేపీ వివేకానంద, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలతో కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ అనుబంధ సంఘల నాయకులు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా బద్దం సుఖేందర్ రెడ్డి



మలక్పేట్,మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మలక్పేట్ కన్స్టన్సీ మూసారాంబాగ్ డివిజన్ కి సంబందించిన అద్వకేట్ బద్దం సుఖేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకర%శీ% చేయడం జరిగింది.బద్దం సుఖేందర్ రెడ్డి గెలుపొందాడం వలన మూసారాంబాగ్ లో స్నేహితులు, బంధువులు, ఘనంగా సన్మానం చేయడం, మిఠాయిలు పంచడం, బాణసంచా కాల్చడం జరిగింది. ప్రమాణ స్వీకారం తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద వర్గాలకు న్యాయం కోసం అసోసియేషన్ లక్ష్యం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.24 గంటలు పేద ప్రజల కోసం తలుపులు తెరిచి ఉంటాయని ప్రత్యేకంగా మలక్పేట్ జోన్ సూర్య పేపర్ విలేకర్ నయీమ్ కి చెప్పడం జరిగింది.

# బిసి జన చైతన్య వేదిక మండల నూతన కమిటీ ఎన్నిక



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిసి జన చైతన్య వేదిక మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా యాదయ్య, ఉపాధ్యక్షులుగా నగేష్ నాయి, రమేష్ రజక, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మెండె అంజయ్య యాదవ్, కార్యదర్శులుగా ఆంజనేయులు వంశరాజ్, గోపాల్గౌడ్, ప్రచార కార్యదర్శిగా ముంతా నరసింహులు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాధువులు, కోశాధికారిగా కురువ రమేష్, కార్యవర్గ సభ్యులుగా బుద్దన్న యాదవ్, రాజు యాదవ్, వీరాంజనేయులు ముదిరాజ్, నర్సింహులుయాదవ్, మల్లేష్యాదవ్, కురువ బాలరాజులు ఎన్నికయ్యారు.

# హమాలీలు, కార్మికులకు లైసెన్స్లు అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్ః గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్, బాటసింగారం రైతు కూలీ సంఘం, సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం హమాలీ కార్మికులకు లైసెన్స్లు అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఆల్ హమాలీ ఫెడరేషన్ మల్లెపాక వీరయ్య వివిధ మార్కెట్లలో పని చేస్తున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వం ద్వారా లైసెన్సులు అందజేసి, వారి దుస్తులు అందజేసేందుకు కొలతలు తీయించారు. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ సీఐటీయూ నాయకులు శివ కుమార్, హమాలీ కార్మికులు ఎండీ షరీఫ్, కే.శివ శంకర్ గౌడ్, కోశాధికారి రామచంద్ర, ఉపాధ్యక్షుడు బుచ్చమ్మ, సలహాదారి మహమ్మద్ షఫీ, అప్సర్, మున్నా, దేవేందర్, ప్రమీల, మానస గౌడ్, వేణు, పోచయ్య కార్మికులు పాల్గొన్నారు.

# సోనియా,రాహుల్ గాంధీలపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి : పరమేశ్వర్ రెడ్డి




కాప్రా,మేజర్ న్యూస్ : నేషనల్ హెరాల్డ్ కేసులో జాతీయ కాంగ్రెస్ నేతలైన సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ నమోదు చేసిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తి వెయ్యాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గారి పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపించారు.తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్కు పాల్పడుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి దిక్కెవ్వరు.... ?



***మొదటిపేజీ తరువాయి...***
పక్కాగా ఇక్కడి అధికారులు లేకపోవటంతో సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కాప్రా, ఎఎస్ రావునగర్, చర్లపల్లి, హెబ్బీకాలనీ, పద్మశాలిటౌన్ షిప్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పద్మశాలి టౌన్ షిప్ లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలంటూ అదనపు అంతస్తుల నిర్మాణాలను గుర్తించి స్లాబ్ నిర్మాణంలోనే సెంట్రింగ్ బాక్సులను తొలగించినా, యథేచ్ఛగా నిర్మాణాలు పూర్తికావస్తున్నాయంటే అధికారుల పనితీరే ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు. అధికారులు, సిబ్బంది ఇక్కడి కాలనీలో వెలుస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవలంటేనే జంకుతున్నారు. కాలనీల్లో మచ్చుకైనా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు సాగిస్తూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను పెంచిపోషిస్తూ అందినకాడికి దోచుకుంటూ ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయాన్ని నీరుగార్చుతున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో పక్కగా కమర్షియల్ నిర్మాణాలతో పాటు, షెడ్లు, అదనపు అంతస్తులు, పెంట్ హౌజ్ ల నిర్మాణాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. ఇక్కడి నిర్మాణాలకు సూత్రదారులు ఎవరు ? అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తోన్న సిబ్బంది , నాయకుల పాత్ర ఎంత ? సిబ్బంది భవనానికో రేటు వసూలు చేస్తూ అక్రమనిర్మాణదారులకు కొమ్ముకాస్తూ సోమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా టౌన్ ప్లానింగ్ విభాగంలో టీపీఎస్ ప్రైవేటు వ్యక్తులను పెట్టి పక్కాగా పనిచేయించుకుంటూ , అందిన కాడికి దండుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఫైల్ కో రేటు చొప్పున వసూళ్లు చేస్తూ దళారులు దర్జాగా రంగప్రవేశం చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. కాప్రాలో బారీ షెడ్డు నిర్మాణంలో టీపీఎస్ చక్రం తిప్పినట్లు , పలు నిర్మాణాల అనుమతుల మంజూరుకు అంతస్తుకో రేటు చొప్పున వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరొపిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ కమిషనర్ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అందుబాటులో లేని టౌన్ ప్లానింగ్ అధికారులు...
లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా , దరఖాస్తు దారులకు నిరాశే ఎదురవుతుంది. టౌన్ ప్లానింగ్ అధికారుల సమన్వయ లోపం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులను ఇబ్బందుకు గురిచేస్తోంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు తమ సమస్యల గురించి కార్యాలయం చుట్టు తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం కారణంగా దరఖాస్తు దారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారుల్లో చలనం లేకపోవటం , దరఖాస్తు దారులనుంచి ఒత్తిడి పెరుగుతుందనే భయంతో వరుస సెలవులో అధికారులు వెళ్లిపోయారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు హెల్ప్ డెస్క్ అందుబాటులో లేకపోవటంతో దరఖాస్తుదారులు నానా ఇక్కట్లకు గువుతున్నారు. తమకు సరైనా సమాదానం చేప్పే అధికారుల జాడే లేదని అధికారుల తీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ ఏంసీ సర్కిల్ లో కాప్రా నంబర్ వన్ గా చెప్పుకునే అధికారులు టౌన్ ప్లానింగ్ అవినీతిలోనూ నంబర్ వన్ అనే ఆరొపనలు వినిపిస్తున్నాయి. మరి అధికారులు ఏలా స్పందిసారో వేచి చూడాల్సిందే.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

***మొదటిపేజీ తరువాయి...*** రెండో విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ... పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనల పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో సజావుగా జరిగేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సాధారణమే అయినప్పటికీ అజాగ్రత్తగా ఉండవద్దని, ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఎవరి బాధ్యతలు వారు సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొదలు పోలింగ్ ముగిసే వరకు చేయాల్సిన ప్రక్రియను ఆయన వివరించారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్, బ్యాలెట్ బాక్స్ ఓపెన్, సీల్ తదితర అంశాలపై పూర్తి సుశిక్షితులై ఉండాలని తెలిపారు.
ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిబంధనల ప్రకారం జరగాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా కౌంటింగ్ సిబ్బంది పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలోని అన్ని విషయాలను సమగ్రంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. శిక్షణలో భాగంగా పోలింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్స్, బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ చెక్ చేసుకోవడం, ఎన్నికల నియమ నిబంధనలు, బ్యాలెట్ బాక్సుల సీల్ విధానం, సంబంధిత ఫారాలు పూరించడం, ప్రిసైడింగ్ అధికారి అధికారాలు, విధులు, పోలింగ్ అధికారుల విధులు తదితరాలను మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, నియమ నిబంధనలను కౌంటింగ్ అధికారులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డా.సునంద రాణి, మాస్టర్ ట్రైనర్లు విజయలక్ష్మి (పి.ఓ యు.సి.డి), మమత (ఈ ఈ ఎలక్ట్రికల్), పోలింగ్ పిఓ లు, ఏపిఓ లు, మైక్రో అబ్జర్వర్, ఓపిఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్స్ లు, మైక్రో అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

# శివారు కాలనీల వాసులకు మురుగు నుంచి విముక్తి

▶▶ త్వరలో ప్రారంభం కానున్న భూగర్భ డ్రైనేజీ పనులు ▶▶ బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మెడోస్ కాలనీ, శ్రీ శ్రీనివాసకాలనీ, జక్కిడినగర్ కాలనీలలో జలమండలి జి.ఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేని కాలనీలకు నూతన డ్రైనేజీ పైప్ లైన్ త్వరలో ప్రారంభమవుతుందని, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్వరలోనే డ్రైనేజీ పనులు ప్రారంభించే విధ ంగా చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ లచ్చిరెడ్డి జలమండలి అధికారులను కోరారు. స్పందించిన జలమండలి జనరల్ మేనేజర్ బృందావన్ మెడోస్, శ్రీ శ్రీనివాస కాలనీ మీదుగా జక్కిడినగర్ కాలనీ నుంచి బ్యాంక్ కాలనీలోని శ్రీ వైష్ణవి మెడికల్ షాపు వరకు నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన కోసం జలమండలి సిజియం శనివారం రోజు వస్తారని, సోమవారం రోజు డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారని కార్పోరేటర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజియం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, బృందావన్ మెడోస్ అధ్యక్షులు శశికాంత్, శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రంజన్, జక్కిడినగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, జగన్మోహన్‌చారి, శర్మ తదితరులు పాల్గొన్నారు.




# రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

***మొదటిపేజీ తరువాయి...*** ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారు మయంగా మార్చారని, కేవలం స్వల్ప ఓట్ల శాతంతో మనం అధికారాన్ని కోల్పోయామని, అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదని, రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఛలో వరంగల్ పేరుతో పార్టీ నిర్వహిస్తున్న 25వ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత, క్యాడర్ సత్తా తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు చూశారని, భవిష్యత్తు అంతా మనదేనని అన్నారు. అంతకముందు తెలంగాణ తల్లికి బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్ లైన్ పనులు ప్రారంభం



***మొదటిపేజీ తరువాయి...*** అనంతరం అధికారులు మరియు స్థానిక చుట్టుప్రక్కల కాలనీ వాసులచే అట్టి ప్రదేశాల్లో పర్యటించారు. కార్యక్రమంలో బాలాజీ నగర్ ఫేస్-2, లక్ష్మీ భవాని కాలనీ, టీ నగర్, కె.వి.ఎన్.రెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శ్ నగర్, పవన్ గిరి, ఎల్లారెడ్డి ఫేస్-2 తదితర కాలనీల ప్రజలు హాజరయ్యారు. ఎత్తుపల్లాలు చూసుకొని పనులు ప్రారంభం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఏర్పాటు చేయించి మీకు డ్రైన్స్ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పోచపోయిన జగదీష్ యాదవ్, చంద్రారెడ్డి, నర్సింగ్ గౌడ్, అనిల్ కుమార్, వాటర్ వర్క్స్ అధికారులు రాజు, బిల్డర్ జగన్ మోహన్ రెడ్డి, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మహిళలకు పోషకాహారం ఎంతో అవసరం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 17): మహిళలకు పోషకాహారం ఎంతో అవసరమని, వీలైనంతవరకు పోషక విలువలున్న ఆమారాన్నే మహిళలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అండాలు అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని అంగన్ వాడీ సెంటర్లో ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషకాహార వారోత్స వాలు నిర్వహించారు.

**TNGOS MACHS Cooperative Housing Society Limited Gachibowli, Hyderabad**
**TENDER NOTICE**
Construction of Club House at society premises a total **land admeasuring 3740 Sq Yards.**
Construction only on and about 1000 Sq Yards along with swimming pool.
Sealed Tenders to be submitted by **25-04-2025** with a non-refundable deposit of **Rs 50,000/-**
Dd's to be drawn in favor of
**TNGOS MACHS LTD**
Account: **52203657618**
IFSC Code: **SBIN0020496**
SBI savings account
Contact Person: **Mr Raju 98666 24040**

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- చలో వరంగల్ గోడ పత్రిక ఆవిష్కరణ
- రజతోత్సవ బహిరంగ సభకు ప్రతి ఇంటి నుంచి తరలిరావాలి



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రజలను మాయమాటలతో మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి , మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని బృందావన్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు మేకల అయ్యప్ప హలులో చలో వరంగల్ ఈనెల 27వ తేదిన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ గోడ పత్రికను గురువారం పట్టణ మాజీ మేయర్ మేకల కావ్య, సీనియర్ నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్, మాజీ కార్పోరేటర్లు మునిగాల సతీష్కుమార్, ఆలూరి సంగీతరాజశేఖర్, మేక లలితయాదవ్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పిన్నోజు సుధాకర్చారి, మైనార్టీ నాయకుడు ఎండీ సాదిక్లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అంతకుముందు జవహర్నగర్లోని మల్లెగూడ, ఫరానగర్, మల్కారం, చెన్నాపూర్, అంబేద్కర్నగర్, చంద్రపురి కాలనీ, సీపీఐ కాలనీ పలు కాలనీల్లో పర్యటించి బొట్టు పెట్టి మహసభకు తరలిరావాలని ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మోస పూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వ చ్చి హైడ్రాతో బెదిరిస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ,రాష్ట్రం అతలాకుతలం అయిపోయిందని, ఎక్కడ కూడా అభివృద్ధి జరుగతలేదని, రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయిందన్నారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత సాగునీరు, తాగునీరు, 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు. మిషన్ భగీరథ పథకంతో మిషన్ కాకతీయతో చెరువులు



తవ్వించి కొత్త ప్రాజెక్టులు నిర్మించి నీరును నింపి వ్యవసాయాన్ని సస్యశ్యామలంగా చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ వస్తేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు.

పదవిలో ఉన్న లేకున్న ఎప్పటికి జవహర్నగర్ అంటే నాగుండేఖాయని, జవహర్నగర్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. చలో వరంగల్ సభకు జవహర్నగర్ నుంచి ప్రతి ఇంటి నుంచి ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు బండకింది ప్రసాద్గౌడ్, మన్నె శేఖర్బాబు, తాటికొండ శ్రీరాములు, ఖాసీం, ఎల్లస్వామి, బాలస్వామి, నర్శింహయాదవ్, బింగి నవీన్గౌడ్, సిద్ధిరాములు, అహ్మద్ పాషా, మతిన్, రఫిక్, మల్లారెడ్డి, లక్ష్మన్గౌడ్, ముక్కెర సతీష్, 16వ డివిజన్ ఇంచార్జి ప్రశాంతి, కేతమ్మ, మంజుల, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## లాల్సాహెబ్గూడ దర్గా ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



కొంపల్లి, మేజర్న్యూస్ః 125 గాజులరామారం డివిజన్ పరిధి లాల్సాహెబ్ గూడ ఫేజ్-2లోని సైలానిబాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు గురువారం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మత గురువులతో కలిసి దర్గా వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలా కర్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, వాహిద్, అజయ్ గుప్తా, సాయి బాబా, మసూద్, సురేష్, జునైద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, దర్గా కమిటీ సభ్యులు రసూల్ భాయ్, మౌలానా, శంషీర్, ఫరీద్, మామూ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ శ్రీచైతన్య పాఠశాలలో అవార్డుల పంట








హైదరాబాద్, మేజర్న్యూస్: జూబ్లీహిల్స్ శ్రీచైతన్య శాఖ పాఠశాల విద్యార్థులు ఇంట్సో లెవల్-2లో అవార్డుల పంట పండించారు. 326 సెలక్షన్స్లో 188 మంది విద్యార్థులకు అవార్డులు వచ్చాయి. 120 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 58 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు, 10 మంది విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు వచ్చాయి. ప్రత్యేక బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు లెనోవో ల్యాప్ట్యాప్, లెనోవో ట్యాప్స్, వైర్లెస్ బ్లూ టూత్స్, వాచెస్ తదితరాలు అందజేశారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. కృష్ణమోహన్, ఇంటిలిజెన్స్ ఇన్స్పెక్టర్ రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ నిరోష అవార్డులు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నిరోష మాట్లాడుతూ విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞావంతులను చేయడమే శ్రీచైతన్య యాజమాన్య లక్ష్యమని తెలిపారు. లెనోవా ల్యాప్ట్యాప్ గెలుపొందిన 01వ తరగతి విద్యార్థిని బితికాదాస్, లెనోవా ట్యాప్ గెలుపొందిన 3వ తరగతి విద్యార్థి చిరంజీవి తన్విక్ కుమార్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ఎజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, జోనల్ కో-ఆర్డినేటర్ జయకుమార్, డీన్ బ్రహ్మయ్య, అకడమిక్ ఇన్చార్జులు, ప్రైమరీ జోనల్ కో-ఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజేలందరిని అభినందించారు. ఈకార్యక్రమం ఒలంపియాడ్ ఇన్చార్జ్ కె. మౌనిక పర్యవేక్షణలో విజయవంతంగా ముగిసింది.

## శేరిలింగంపల్లి డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశు ధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయి కిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరరావు, రామకృష్ణ, శేషారావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నీటి కష్టాలు తలెత్తకుండా చూసుకోవాలి

**ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**



దుండిగల్ మేజర్ న్యూస్ : వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని ఎమ్మెలే కేపీ. వివేకానంద సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ భౌరంపేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెలే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారంలో ఒక్క రోజు కూడా సరిగ్గా సరఫరా కావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రెండు మూడు రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబేడి బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేకర్ ముదిరాజ్, కటకం వీరేశ్, గోపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్గా డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్పర్సన్గా డా. జస్టీస్ షమీమ్ అఖ్తర్ గురువారం ఉదయం కమీషన్ కార్యాలయంలోగల తన ఛాంబర్లో కమీషన్ నూతన చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా జ్యూడిషియల్ సభ్యులుగా శివాది ప్రవీణ,నాన్ జ్యూడిషియల్ సభ్యులుగా డా. బి. కిశోర్లు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమీషన్ నూతన చైర్పర్సన్ షమీమ్ అఖ్తర్ ఆధ్వర్యంలో నూతన కోర్ట్ను నిర్వహించి,మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి 300 మేరకు పాత కేసులను ప్రత్యేకంగా పరిశీలించారు. పెండింగ్లోనున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా మానవ హక్కులను కాపాడేదిశగా చర్యలను తీసుకోవడం జరిగిందని కమీషన్ చైర్పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమీషన్ చైర్పర్సన్ డా. జస్టీస్ షమీమ్ అఖ్తర్ మీడియాతో మాట్లాడుతూ కమీషన్ సభ్యులతోకల్సి నేడు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని,తాము వెంటనే కేసులపై తగిన విచారణను ప్రారంభించామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ చట్టం,1993లో పేర్కొనబడిన లక్ష్యాలను సాధించడానికి కమీషన్ పటిష్టంగా కృషి చేస్తుందన్నారు.

# వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రత్యేక ప్రణాళిక : కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ లోని న్యూ పద్మ నగర్ కాలనీ నందు స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కొరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈ.ఈ కార్తీక్, ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, అధికారులతో కలిసి కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలు కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్, క్రాంతి నగర్, రాఘవేంద్ర నగర్ కాలనీ, కేకే ఎంక్లేవ్, సామ సరస్వతి కాలనీ నుండి వచ్చే వరద నీరు లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లి న్యూ పద్మా నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2,3,4 ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేలా వరద నీరు సవ్యంగా వచ్చి స్ట్రామ్ వాటర్ డ్రైన్ తో పాటు ఐరన్ క్యాచ్ పిట్ లో కలిసే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించడం జరిగింది.దీర్ఘకాలంగా వరద నీటి సమస్యతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ, గతంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు ఈ సమస్యను విస్మరించిన నేపథ్యంలో తప్పనిసరిగా శాశ్వత పరిష్కారం చూపించాలనే సదుద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకుని
స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ పద్మనగర్ కాలనీ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రావు, వెంకట్ కిషన్ రావు, భూపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నాయకులు సద్ది సందీప్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ప్రతిపక్షల గొంతు నొక్కడమే బిజెపి పరిపాలన కొనసాగుతుంది : బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే పరిపాలన అనుకుంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై నేషనల్ హెరాల్డ్ కేసు నమోదు చేసినందుకు నిరసనగా గురువారం ఏఐసిసి పిలుపుమేరకు ఈడీ కార్యాలయం ముందు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేశారు .ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలో నుండి బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికులు మూసాపేట చౌరస్తా నుంచి ఈడి కార్యాలయానికి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని మా అగ్ర నేతలను అణగదొక్కాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. కానీ 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎవరూ ఏమీ చేయలేరన్నారు. ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం వల్ల జరిగేది ఏమి ఉండదన్నారు. వెంటనే రాహుల్ సోనియా పై కేసులు ఎత్తివేయాలని




సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, సతీష్ రెడ్డి, మేకల మైకేల్, లక్ష్మయ్య, స్వాధు ప్రతాప్ రెడ్డి, కృష్ణరాజు పుత్, ప్రవీణ్ కుమార్, సంతోష్, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకుల్లు , మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ధర్నాలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి




కొంపల్లి, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీలపై ఎన్డీయే ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఈడి పేరుతో రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ గురువారం హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

# ఈడి కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్ నేతల నిరసన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేషనల్ హెరాల్డ్ ఆస్తుల విషయంలో అవినీతి జరిగిందంటూ ఈడి తన చార్జి సీట్లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లు చేర్చడం అత్యంత దురదృష్టకరమని యూత్ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పిలుపుమేరకు బషీర్బాగ్ ఈడీ కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ అనీష్ గంగపుత్ర, ఖైరతాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ వినోద్ నాయక్, సోమాజిగూడ కాంటెస్ట్ కార్పొరేటర్ నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ తదితరులు ప్లకార్డులు చేత భూని ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం డౌన్డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సోనియమ్మ కుటుంబాన్ని కావాలని అప్రతిష్ట పాలు చేయడం బిజెపికి తగదని ఆక్రోషించారు. స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొనని బిజెపి పార్టీ దేశం కోసం, ధర్మం కోసం అంటూ నీతులు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ కుటుంబానికి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఇలాంటి సిగ్గుమాలిన చర్యలకు బిజెపి నేతలు దిగడం హాస్యాస్పదమన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, బీసీ కుల గణనలతో రాహుల్ గాంధీ రాకెట్ వేగంతో ప్రజల మనసులను గెలుచుకుంటుంటే, ఓర్వలేని బిజెపి తప్పుడు కేసులు పెట్టడం గర్హనీయమన్నారు. దేశ సమగ్రతను దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వానికి 2029 ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. వెంటనే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను చార్జి సీట్ల నుంచి తొలగించకుంటే బిజెపి నాయకులను రాష్ట్రములో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈడిని తమ జేబు సంస్థగా మార్చుకొని కాంగ్రెస్ నాయకులపై దేశవ్యాప్తంగా అక్రమ కేసులు బనాయిస్తుందని ఆవేదన చెందారు. కనుక వెంటనే మోడీ, అమిత్ షా లు వెంటనే సోనియా, రాహుల్ గాంధీ లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌లో గ్లో బై కీర్తిలాల్స్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హౌస్ ఆఫ్ కీర్తిలాల్స్ నుండి, సమకాలీన డైమండ్ గోల్డ్ జ్యువెలరీ బ్రాండ్ అయిన "గ్లో బై కీర్తిలాల్స్", హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ లో తన సరికొత్త ప్రత్యేక షోరూమ్ ను ప్రారంభించింది. ఈ షోరూమ్ ప్రారంభం తో భారతదేశం అంతటా బ్రాండ్ యొక్క పెరుగుతున్న ఉనికికి ప్రతీకగా ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని
కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్, అన్నారు. వ్యూహాత్మకంగా హైదరాబాద్ యొక్క అత్యంత ఉన్నతమైన పరిసరాలలో ఒకటైన, కొత్త "గ్లో బై కీర్తిలాల్స్" షోరూమ్ బ్రాండ్ యొక్క సిగ్నేచర్ ఆభరణాలను, సొగసైన, తేలికపాటి సహజ వజ్రం బంగారు ఆభరణాలను, ఆదునిక పట్టణ ఖాతాదారులకు అందిస్తుందన్నారు. ఈ షోరూమ్, నేటి ఆధునిక మహిళ యొక్క శైలి సున్నితత్వాలను ప్రతిబింబించేలా రూపొందించబడిందన్నారు. ఈ కొత్త దుకాణం రోజువారీ దుస్తులు ధరించే సామర్థ్యాన్ని కాలాతీత విలాసాలతో సజావుగా మిళితం చేసే సేకరణలను ప్రదర్శిస్తుందన్నారు."గ్లో బై కీర్తిలాలను జూబ్లీ హిల్స్ లో విస్తరించడం తో బ్రాండ్ ఫిలాసఫీని సంపూర్ణంగా పూర్తి చేసే డైనమిక్ ట్రెండ్ సెట్టింగ్ ప్రాంతం గా నిలుస్తుందని చెప్పారు. మహిళలు వారి జీవనశైలికి తగిన ఆభరణాలను కనుగొనగల గమ్యాన్ని అందించడంలో తాము ముందున్నామన్నారు. గ్లో బై కీర్తిలాల్స్ అనేది హౌస్ ఆఫ్ కీర్తిలాల్స్ క్రింద సమకాలీన వజ్రాలు బంగారు ఆభరణాల బ్రాండ్, ఇది 85 సంవత్సరాలకు పైగా చక్కటి హస్తకళలో వారసత్వానికి ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

# ఘనంగా...దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన మహొత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. శ్రీ గణపతి అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ, నవగ్రహ, కోడెనాగు, జంట నాగు విగ్రహాలు ప్రతిష్టాపన మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఎంబీ సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, మల్కా జిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ , కాలనీ పెద్దలు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, ఎన్ వీ లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూర్యప్రకాశ్, వంశీ ముదిరాజ్ తో పాటు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో హజరైనారు.



# సిసి రోడ్డు ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ను కోరిన వెంకట పాపయ్య నగర్ కాలనీవాసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లోని రోడ్డు నెంబర్ 1 లో ఇటీవల డ్రైనేజీ పనులు పూర్తయి కట్ చేసిన సీసీ రోడ్డును ప్యాచ్ వర్క్ చేసి పునరుద్ధరించాలని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు జూపల్లి జనార్దన్ రావు, జీవన్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 ఏప్రిల్ 2025

# మహీంద్రా విశ్వవిద్యాలయంలో ఈనెల 23, 24 తేదీలలో వీసీల సమావేశం

## - నెక్ట్స్ జనరేషన్ లీడర్స్‌పై దృష్టి

Mahindra™ University
Global Thinkers. Engaged Leaders.

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్‌లోని 150 పైగా ప్రముఖ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు ఈనెల 23, 24వ తేదీలలో హైదరాబాద్‌లోని మహీంద్రా విశ్వవిద్యాలయంలో సమావేశం కానున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (సీఐపీయూ) సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్‌పర్సన్, మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడురి తెలిపారు. భారత్ హయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2025 (బీహెచ్ఈఎస్)గా పిలిచే ఈ సదస్సును కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (సీఐపీయూ), మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ తో కలిసి నిర్వహిస్తుందన్నారు. 'భారత ఉన్నత విద్యలో నెక్స్ట్ జనరేషన్ లీడర్ల నిర్మాణం' అనే థీమ్‌తో ఈ సమావేశం జరగనుందన్నారు. రెండు రోజుల ఈ సమావేశంలో ప్రముఖ ఆలోచనాపరులు, విధాన రూపకర్తలు, విద్యా దార్శనికులు, పరిశ్రమ నాయకుల ముఖ్య ఉపన్యాసాలు, ప్లీనరీ సెషన్లు, ప్యానల్ చర్చలు కలవన్నారు. నెక్స్ట్ జనరేషన్ లీడర్స్ తయారు చేయడంపై వంద మంది వైస్ చాన్సలర్స్ చర్చించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (సీఐపీయూ) చీఫ్ ప్యాట్రన్, ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాహుల్ వీ కరాడ్, మాట్లాడుతూ ఈ యుగంలో విద్యా నాయకత్వానికి వేగవంతమైన దృష్టి, గ్లోబల్ ఆలోచన, విలువలతో కూడిన దృక్పథం అవసరమన్నారు. ఇది సమాజ మార్పు, ప్రపంచ పోటీకి సిద్ధమైన దార్శనికులను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం హాజరు కానున్నారని చెప్పారు. గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా నాక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, ఎన్బీఏ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే పాల్గొంటారన్నారు. ఇంకా సీఐపీయూ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ గోపాల్ పాఠక్, గ్లోబల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ టీఐఈ చైర్మన్ మురళి బుక్కపట్నం, సీఐపీయూ గౌరవ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జీకే. శిరూడే పాల్గొంటున్నారు. ఏప్రిల్ 24న జరగనున్న ప్లీనరీ సెషన్‌లో ముఖ్యాంశాలు.. వచ్చే దశాబ్దంలో విద్యా నాయకత్వ వికాసం, విద్యను 'సాఫ్ట్ పవర్'గా ఉపయోగించే దిశగా దృష్టికోణం, పరిశోధన సామర్థ్య నిర్మాణంలో ప్రభుత్వ – ప్రైవేట్ భాగస్వామ్యం, డిజిటల్ యుగానికి అనుగుణమైన నాయకత్వ నైపుణ్యాలు, పరిశోధన, ఆవిష్కరణలలో నాయకత్వాన్ని తీర్చిదిద్దడం తదితర ఉంటాయి. ఈ సదస్సు భారత ఉన్నత విద్యకు ఒక దిశానిర్దేశక వేదికగా నిలవనుంది. ఈ సెషన్లలో వర్జీనియా టెక్, సావిత్రీబాయి పూలే పుణే యూనివర్సిటీ, నిక్‌మార్ యూనివర్సిటీ, బిట్స్ పిలాని, ఐఐఎం తిరుచిరాపల్లి, సార్లా బిర్లా యూనివర్సిటీ, శ్రీశ్రీ యూనివర్సిటీ, సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, బెర్లిన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఇన్నోవేషన్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) వంటి దేశీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి ప్రముఖ అధ్యాపకులు, ప్రతినిధులు పాల్గొననున్నారు. సీఐపీయూ అనేది లాభాపేక్షలేని సంస్థగా పని చేస్తుంది. ఇది దేశ, విదేశీ వేదికలలో తృతీయ, ఉన్నత విద్య, విశ్వవిద్యాలయ స్థాయిల అభివృద్ధి, ప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తూ ఉంటుంది.

# నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగరానికి జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు మోటార్ల బిగించుకోవడం జలమండలి అధికారుల దృష్టికి వచ్చింది. దీని వల్ల మిగిలిన వినియోగదారులకు.. లో- ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతోంది. ఇలా చేయడం చట్టరీత్యా నేరం.ఈ నేపథ్యంలో జలమండలి విజిలెన్స్ అధికారులు క్రమంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న మోటార్లు సీజ్ చేసారు. గురువారం రోజున ఓ అండ్ ఎం డివిజన్ నంబర్-5, నారాయణగూడ పరిధిలోని పర్దాగేట్ ప్రాంతాలో ఓ అపార్ట్మెంట్ లో నల్లాకు మోటార్లు బిగిస్తున్నారని స్థానికులు జలమండలి విజిలెన్సు అధికారులకు వాటప్స్ లో సమాచారం అందించారు.. దీంతో స్పందించిన అధికారులు నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 6 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అపార్ట్మెంట్ లో మొత్తం 6 ఫ్లోర్ లు ఉండగా.. ఆయా యజమానులు ఫ్లోర్ ఒకటి చొప్పున 6 మోటార్లు బిగించి నీటిని తోడడం కొసమెరుపు. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.

### పాశం యాదగిరి కి డాక్టర్ శ్రీధర్ రెడ్డి పురస్కారం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పేరుతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఏటా ప్రదానం చేసే ధర్మనిధి సాహిత్య పురస్కారానికి ఈసారి ప్రముఖ పాత్రికేయుడు, రాజకీయ విశ్లేషకుడు పాశం యాదగిరి ఎంపికయ్యారు.శ్రీధర్ రెడ్డి సతీమణి డాక్టర్ బి. విజయలక్ష్మి పరిషత్తులో నెలకొల్పిన ఎండోమెంట్ నుంచి ఏటా ఈ పురస్కారం అందజేస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే ఒకటో తేదీన సాయంత్రం ఐదున్నరకు పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే సభలో పూర్వ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాశం యాదగిరికి పురస్కారం అందచేస్తారని పేర్కొన్నారు.పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తారని డా.చెన్నయ్య తెలిపారు.

# ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఏప్రిల్ 30వ తేదీ లోగా ఆస్థి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ - చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి**



చందానగర్,మేజర్ న్యూస్ : 2025-2026 సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి కోరారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో రెవిన్యూ విభాగం తొ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉప కమీషనర్ గారు మాట్లాడుతూ.. ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఏప్రిల్ నెల ముందస్తు లక్ష్యమైన 64.41 కోట్లు (ఎర్లీ బర్డ్ పథకం ద్వారా)వసూలు చేయాలని, సెలవు రోజులలో కుడా ఆస్థి పన్ను వసూలు చేయాలని అదేశించారు.గృహస్తులు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను 5 శాతం రాయితీతో ముందస్తుగా చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకొని తమ గృహ, వాణిజ్య ప్రాంతాలకు సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించాలని కోరారు. ఈనెల 1వ తేదీ నుంచి ఎర్లీ బర్డ్ పథకం ప్రారంభమైందని, ఈనెల 30 వరకు మాత్రమే ముందస్తు పన్ను చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.2024- 25 ఆర్థిక సంవత్సరంలో నివాస, నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను పూర్తిగా చెల్లించిన వారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీ బర్డ్ పథకానికి అర్హులు అని ఉప కమీషనర్ గారు తెలిపారు.శుక్రవారం, శనివారం, ఆదివారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లొ ఆస్థి పన్ను చెలించుకోవచ్చని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి కోరారు.ఈ సమావేశం లొ ఏఎంసి శ్రీ మహేందర్ రెడ్డి , టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా...హైస్కూల్లో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్ లోని శాంతి నికేతన్ హైస్కూల్‌లో గురువారం 'కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే' ను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాము యాదవ్ హాజరైనారు. ఈ కార్యక్ర మంలో చిన్నారులు పట్టభద్రుల వేషా ధారణతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిన్నారులు కొత్త దశలోకి అడుగు పెడుతు న్నందుకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా పాడై పోయిన పవర్ బోర్ ను పరిశీలించి స్థానికుల వినతి మేరకు మరమ్మ త్తు చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకుండా, ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మంచి నీటి సరఫరా సమయాలపై దృష్టి సారించాలని ఆయన అధికారులను కోరారు. పవర్ బోర్ మరమ్మత్తు చేయించి, వినియోగంలోకి తీసు కుని వచ్చినందుకు బస్తీ వాసులు ఈ సంద ర్భంగా కార్పొరేటర్ ను శాలువాతో సన్మానిం చి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ యాద వ్, బస్తీవాసులు సుగుణమ్మ, సతీష్, రాంలీ ల, కళావతి,లక్ష్మి, స్వప్న, రాంబాబు, సతీష్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### బాలాజీ నగర్ డివిజన్‌లో ఘనంగా బిజెపి ఆవిర్భావ వారోత్సవాలు

**బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ భువన విజయ గ్రౌండ్స్ డివిజన్ పోలింగ్ బూత్ అధ్యక్షులు సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక డివిజన్ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కమలం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు రఘురాం, బాలాజీ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణు, శ్రావణ్, ఆకుల రాము, జిల్లా అధికార ప్రతినిధి తోటరమేష్, డివిజన్ కార్యదర్శి మురళి, మాజీ డివిజన్ అధ్యక్షులు హరిబాబు, ప్రేమ్, శేఖర్, జగదీష్, వెంకటరమణ, నర్వ పవన్, జిల్లా మహిళా మోర్చా సెక్రెటరీ సెన్సార్ బోర్డు మెంబర్ రేవతి, మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ లహరి, తోట ప్రశాంత్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేషన్ సన్న బియ్యంతో ప్రతి పేద వాడింట పండుగ వాతావరణం

**- ప్రజా ప్రభుత్వంపై బురద చల్లే పనిగా పెట్టుకున్న విపక్షాలు - హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రజా పాలనలో ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లే పనిగా విపక్షాలు వ్యవహరిస్తున్నాయని, ఎవరెన్ని కుట్రలుపన్నినా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. సన్న బియ్యం పథకంతో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడటం లేదని అన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డ్ లబ్ధిదారులకు అందించే బియ్యం పక్క దారి పట్ట వద్దనే లక్ష్యంతో ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన రేషన్ షాపు ల ద్వారా అందించే సన్న బియ్యం పథకం ప్రతి పేద వాడి ఇంట పండుగ వాతావరణం నెలకొందని హర్షం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ కు చెందిన లలిత మర్యాదపూర్వకంగా తనను ఇంటికి ఆహ్వానించారని, ప్రభుత్వం అందించిన బియ్యంతో ఏర్పాటుచేసిన సహ బంతి లో పాల్గొని విందును స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాజు గౌడ్, మమతా, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడి చేస్తున్న వెస్ట్ బెంగాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి : సురభి రవీందర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, హిందువులపై వెస్ట్ బెంగాల్లో జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు వెంటనే ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు కోరారు. గురువారం ఓ సమావేశంలో రవీందర్ రావు మాట్లాడుతూ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాన్ని చేస్తూ హిందువులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగా బెంగాల్ రాష్ట్రంలో అల్లర్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే మమత బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.

# వండర్లా ఈ వేసవిలో ప్రత్యేకమైన 'మైండ్-బ్లోయింగ్ సమ్మర్' ప్రకటించింది

**- పూల్‌సైడ్ డీజే, ఆమ్రస్ ఫెస్టివల్, ఆకర్షణీయమైన డిస్కౌంట్ ఆఫర్ - నగరంలో ఉత్తమ వేసవి ప్రదేశం, కుటుంబాలు, విద్యార్థులు, సాహసప్రియుల కోసం విస్తృతమైన వినోదం, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారతదేశంలో అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్క్ అయిన వండర్లా హాలిడేస్ లిమిటెడ్, ఈ వేసవిని మరింత ఉత్సాహభరితంగా మార్చుతోంది. తమ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'మైండ్-బ్లోయింగ్ సమ్మర్' ను ప్రారంభించింది. ఈ ప్రత్యేక సీజన్ సెలబ్రేషన్‌లో భాగంగా, వినూత్నమైన నైట్ పార్క్ కార్యక్రమం, ఉత్సాహభరితమైన జుంబా సెషన్లు,ఉల్లాసాన్ని పెంచే పూల్‌సైడ్ డీజే , మామిడి రుచులతో నిండిన 'ఆమ్రస్ ఫెస్టివల్', అలాగే కుటుంబాలు, పిల్లలు, విద్యార్థులు, సాహసప్రియులు కోసం ఆకర్షణీయమైన డిస్కౌంట్ ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయి.

ల్యాండ్ రైడ్స్ వాటర్ రైడ్స్ ఆకర్షణలకు మించి, వండర్లా హైదరాబాద్ ఈ వేసవిలో కుటుంబాలు, గ్రూపుల కోసం పూర్తి స్థాయి వినోదాన్ని అందించేందుకు వినూత్నమైన కార్యక్రమాలను అందిస్తోంది. వేసవి కాలమంతా, అతిథుల ఆనందపరిచేందుకు సహాయపడతాయి. పిల్లలు మరియు పెద్దలకు ఇది ఆకర్షణీయంగా ఉంటుంది.

పార్క్ అంతటా ఏర్పాటు చేసిన ఫన్ గేమ్స్ మరియు గ్రూప్ యాక్టివిటీస్ వివిధ వయసు వారికి మరింత వినోదాన్ని అందిస్తుంది. ఈ సీజన్‌లోని ప్రత్యేక ఆకర్షణగా ఆహార ప్రియుల కోసం 'ఆమ్రస్ ఫెస్టివల్' నిర్వహించబడుతోంది. ఈ ఏడాది వండర్లా తన 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుండగా, ఈ సమ్మర్ సీజన్ ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా నైట్ పార్క్ కార్యక్రమం ప్రారంభించబడుతోంది. ఈ సందర్భంగా పార్క్ ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఓపెన్‌గా ఉంటుంది. కేవలం స్వల్ప అప్గ్రేడ్ ఫీజుతో సందర్శకులు ఈ ప్రత్యేక అనుభవాన్ని ఆస్వాదించవచ్చు %-% ఈ వేసవిలో వినోదానికి ఎండింగ్ ఉండదు! క్రొత్తగా ప్రారంభించిన అంతర్జాతీయ స్థాయి ప్రత్యేక రైడ్స్, వి ఆర్ మ్యూజిక్ ఎక్స్పీరియన్స్ -హైపర్వర్స్, ఈ సీజన్‌లో వండర్లా హైదరాబాద్ మీకు మరచిపోలేని అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ప్రత్యేక ఆఫర్లు: మైండ్-బ్లోయింగ్ సమ్మర్ ఆఫర్: ముందుగా ఆన్‌లైన్‌లో టికెట్లు బుకింగ్ చేస్తే టిక్కెట్లపై 20% తగ్గింపు, సీనియర్ సిటిజన్స్ : టిక్కెట్లపై 50% తగ్గింపు పిల్లలు: ఫ్లాట్ 20% తగ్గింపు విద్యార్థులు ( 10%-%12 క్లాసుల వారు ): ఆన్‌లైన్ ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉండే హాల్ టిక్కెట్ ఆఫర్ ద్వారా ఫ్లాట్ 35% తగ్గింపు.




కాలేజ్ విద్యార్థులు : ఆన్‌లైన్ ఆఫ్‌లైన్‌లో అందుబాటు లో ఉన్న చెల్లుబాటు అయ్యే కాలేజ్ ఐడి ని చూపించడం పై 25% తగ్గింపు పొందండి.

వేసవి కార్యక్రమాల గురించి, వండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలప్పిళ్ళి మాట్లాడుతూ,"మేము 'మైండ్-బ్లోయింగ్ సమ్మర్స్' ను ప్రకటించడంలో చాలా ఆనందంగా ఉన్నాము. ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు, సమగ్రమైన హైజీన్ ప్రోటోకాల్స్, మా అన్ని పార్కుల్లో కొత్త ఆకర్షణలు కలగలిపిన ఈ వేడుక ద్వారా, ప్రతి సందర్శకుడికి ఒత్తిడిలేని, ఆనందభరితమైన అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. ఈ సీజన్‌లో మేము ప్రత్యేకంగా కుటుంబాలు గ్రూపుల కోసం వినూత్నమైన కార్యక్రమాలు, రుచికరమైన వేసవి వంటకాలు,మరచిపోలేని అనుభూతులను రూపొందించాము, వారీ సందర్శన తర్వాత చాలా కాలం పాటు గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలతో బయలుదేరేలా రూపొందించిన ప్రత్యేక అనుభవాలను అందించనున్నాము. ఈ వేసవి ప్రత్యేకతలు ఆఫర్‌లు హైదరాబాద్, బెంగళూరు, కొచ్చి భువనేశ్వర్‌లోని వండర్లా పార్కులలో కూడా చెల్లుబాటు అవుతాయి, వాటి సంబంధిత బుకింగ్ పోర్టల్‌లలో వివరాలు అందుబాటులో ఉంటాయి.

హైదరాబాద్ పార్క్ - ఆన్లైన్ నమోదు పోర్టల్ : https://bookings.wonderla.com/ | సంప్రదించాల్సిన నంబర్ : 084 146 76333 %శీతీ ం91 91000 63636

# ఉన్నత పాఠశాలలో బ్రదర్ హుడ్ డే

**సామాజిక అవగాహనను ప్రోత్సహించడానికి నిర్వహించిన గీతం స్టూడెంట్స్ క్లబ్ చరైవేతి**







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రుద్రారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'బ్రదర్ హుడ్ డే'ని ఇటీవల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని విద్యార్థి విభాగం చరైవేతి నిర్వహించింది. గీతం ఆతిథ్య విభాగం ప్రోత్సాహం తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం,బాలల మనస్సులో సామాజిక అవగాహన,ఐక్యత, కరుణను పెంపొందించేందుకు లక్ష్యించారు. ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా, నోటి ఆరోగ్యం, పరిశుభ్రత ను ప్రోత్సహించడానికి మహేశ్వర మెడికల్ కళాశాల వైద్యుల సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థుల కు అక్కడే దంత పరీక్షలు జరిపి, మంచి నోటి సంరక్షణ పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు. బాలల వ్యక్తిగత భద్రత, శరీర స్వయం ప్రతిపత్తి వంటి సున్నితమైన అంశాలను విడమరిచి చెప్పారు.తమను తాము రక్షించుకోవడానికి, సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకోవడానికి అవసరమైన జ్ఞానాన్ని వారికి వివరించి, మంచి స్పర్శ, చెడు స్పర్శలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరికీ ఉపయోగపడే స్టేషనరీ కిట్లు, శీతల పానీయాలను పంపిణీ చేశారు. మొత్తం మీద ఈ కార్యక్రమం, గీతం యొక్క సమగ్ర విద్య, సమాజ శ్రేయస్సుకు నిదర్శనంగా నిలిచి, పాఠశాల బాలలపై శాశ్వత ముద్ర వేసింది అనడంలో అతిశయోక్తి లేదు.

# తెనాలి డబుల్ హార్స్ గ్రూప్‌నకు అవార్డ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెనాలి డబుల్ హార్స్ గ్రూప్‌నకు మరో గౌరవించదగిన గుర్తింపు లభించింది. యూఆర్ఎస్ మీడియా మరియు ఆసియా వన్ మ్యాగజైన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 25వ ఆసియన్ బిజినెస్ సోషల్ ఫోరమ్ కార్యక్రమంలో, సంస్థకు ఇండియాస్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ బ్రాండ్స్ లీడర్స్ 2024%-%25 అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మునగాల మోహన్ శ్యాం ప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా మునగాల మోహన్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ గౌరవం తెనాలి డబుల్ హార్స్ కుటుంబానికి మాత్రమే కాక, మాతో కలిసిన ప్రతి వినియోగదారుడు, డిస్ట్రిబ్యూటర్, భాగస్వామి నమ్మకానికి అద్దంపడుతోందన్నారు.

ఈ గుర్తింపు మా ప్రయాణంలోని ఓ మైలురాయి. ఇది తెనాలి అనే చిన్న పట్టణం నుండి ప్రపంచ స్థాయిలో విశ్వసనీయత సంపాదించిన మా ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ గౌరవాన్ని మా బృందం, రైతులు, వ్యాపార భాగస్వాములు మా మీద నమ్మకాన్ని ఉంచిన ప్రతి వినియోగదారుడికి అంకితం చేస్తున్నాము. మేడ్ ఇన్ తెనాలి, మేడ్ ఫర్ ది వరల్డ్" అన్న సిద్ధాంతంతో మా ప్రయాణం కొనసాగుతుందని మోహన్ శ్యాం ప్రసాద్ అన్నారు.డబుల్ హార్స్ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో, అంతర్జాతీయంగా 12 దేశాల్లో లభ్యం. అమెరికా, కెనడా, గల్ఫ్ దేశాల్లో సంస్థ గణనీయమైన మార్కెట్‌ను సంపాదించుకుంది. 2,200కిపైగా డిస్ట్రిబ్యూటర్లు, 2.5 లక్షల రిటైల్ స్టోర్లతో మిలియన్ల మంది వినియోగదారులకి చేరువైంది.

# ఈ పిల్ల జానపద గీతం ప్రోమో విడుదల..

**- ఏఐ సాంకేతికతతో రూపొందిన తొలి తెలుగు జానపద గీతం - కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ కిషోర్ కుమార్ ఏనుగు సారధ్యంలో**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఏఐ సాంకేతికతతో తొలి తెలుగు జానపద గీతం విడుదల అయ్యింది. రోజురోజుకీ మన జీవితంలో భాగమవుతున్న కృత్రిమ మేధ(ఏఐ) ఇప్పుడు మన తెలుగు జానపద గీతాలు కూడా పాడేస్తుంది. దీనిని కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ అనే యూట్యూబ్ ఛానల్ సాధ్యం చేసింది. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ కి చెందిన కిషోర్ కుమార్ ఏనుగు రచించిన 'ఈ పిల్ల' అనే జానపద గీతం(ఫోక్ సాంగ్) ప్రోమోను విడుదల చేశారు. ఈ సందర్భంగా పాటకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కిషోర్ కుమార్ మాట్లాడుతూ... ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిమిషాల వ్యవధిలో పాటలు సృష్టించడం సాధ్యమవుతుందని చెప్పారు. సరైన పదబంధాలతో రచించిన పాటల ద్వారా భావాలను వ్యక్తీకరించే అవకాశం లభిస్తుందని తెలిపారు. వీడియో రూపంలో, నేడు ఉ.8 గంటలకు వారి యూట్యూబ్ ఛానల్ (కిన్ని మ్యూజిక్ స్టూడియోస్) %హ్ట్జూం://ఎశీబఎవ.ఔశీఎ/ఏఎఅఅఅఎబఅఎర్బంఅశీం% ద్వారా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. హేమలత, సునీషా రెడ్డి ఏనుగు సంయుక్త నిర్మాణంలో రూపొందిన 'ఈ పిల్ల' అనే ఈ పాటకి హర్ష నృత్యరీతులు సమకూర్చగా, చైతన్య దర్శకత్వం వహించారన్నారు. నీరజ్ కెమెరా, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించగా, వంశీకృష్ణ, సరస్వతి చవాన్ నటించారన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

▶▶ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలి ▶▶ అధికారులతో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సమీక్షా సమావేశం




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి , జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. అందుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రాబోయే వర్షాకాలంలోపు నాలల విస్తరణ పనులను జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని,నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని అన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని పీఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృదిని చేపట్టాలని సూచించారు. గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని , అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికెడి ప్రసాద్, ఈఈ ఇంద్ర బాయి ,డీఈలు దుర్గ ప్రసాద్, విశాలాక్షి, శ్రీదేవి, ఏఈ లు జగదీష్, ప్రశాంత్, రషీద్, ప్రతాప్, సంతోష్ , సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ మహాసభకు లక్షలాధిగా తరలివచ్చి విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే మల్లారెడ్డి

▶▶ ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానించిన ఎమ్మెల్యే ▶▶ ఎమ్మెల్యేను సన్మానించిన కూటికంటి వెంకటేష్‌గౌడ్, సిద్దులుయాదవ్, మూల సోమయ్యగౌడ్

జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః ఈనెల27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహసభకు గులాబి శ్రేణులు లక్షలాధిగా తరలివచ్చి విజయంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు చలో వరంగల్ కార్యక్రమంలో భాగంగా గురువారం జవహర్‌నగ ర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అరుందతినగర్, మల్కారం, చెన్నాపుర్, అంబేద్కర్‌నగర్ పలు కాలనీల్లో పర్యటించారు. జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కూటికంటి వెంకటేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులుయాదవ్, బిసి సెల్ అధ్యక్షులు మూల సోమయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్‌నగర్‌లో ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు బొట్టు పెట్టి ఆహ్వాన పత్రికలు అందజేస్తూ మహసభకు తరలిరావాలని కోరారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 2000 సంవత్సరంలో ఉద్యమం చేపట్టిన పార్టీ 2025 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుని రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ అని , అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే ప్రజావ్యతిరేకం మొదలైందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, మరో 20 ఏళ్ల వరకు అధికారంలోకి రాదని జోష్యం చెప్పారు. చలో వరంగల్ మహసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పోరేటర్లు ఆలూరి సంగీతరాజశేఖర్,జిట్లా శ్రీవాణి శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, జవహర్‌నగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పిన్నోజు సుధాకర్‌చారి, సీనియర్ నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్, ఎస్సిసెల్ అధ్యక్షులు ఆనందాస్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షులు పాము భాస్కర్, రాపోలు సాయి కుమార్, లక్ష్మణ్‌గౌడ్, భాస్కర్, ఐసోషల్ మీడియా కన్వీనర్ హైమద్ పాషా, యూత్ అధ్యక్షులు పలాస అశోక్, దిలిప్, నరేష్, కృష్ణ యాదవ్, డేవిడ్ రాజు, శంకరయ్య, బొట్టు నర్సింహ, మహిళాధ్యక్షురాలు మహేశ్వరి, మంజుల, విజయ, మల్లమ్మ, ధనలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు గౌలిగూడాకు అందిన త్రాగునీరు ..

▶▶ ఆరు రోజులుగా నిలిచి పోయిన త్రాగునీరు ▶▶ బొగ్గులకుంట రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా ▶▶ 100 ఏళ్ల క్రితం నాటి పైపులైనుకు తుప్పు ▶▶ అధునాతన రోబోటిక్ కెమెరా సాయంతో గుర్తింపు ▶▶ 14 ఇంచుల నూతన పైపులైను ఏర్పాటు ▶▶ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజాసింగ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గత ఆరు రోజులుగా గౌలిగూడ ప్రాంతానికి తాగునీరు సరఫరా నిలిచిపోయింది. పుతిలి బౌలి మెట్రో స్టేషన్ కింద గల 14 ఇంచుల వాటర్ లైన్ తుప్పు పట్టి నీరు వృధాగా నాలలోకి వెళ్తున్నాయి. ఈ లైను బొగులకుంట రిజర్వాయర్ నుండి గౌలిగూడ ప్రాంతం వరకు భూగర్భంలో ఉండడంతో బ్రేక్ అవ్వడం జరిగింది. సమస్యను గుర్తించడానికి జలమండలి అధికారులు, స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ఆరు రోజులుగా అనేక ప్రాంతాల్లో తవ్వి పరిశీలించడం జరిగింది. మూడు ప్రాంతాల్లో తోవ్విన తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోగా, మరింత జడలమైంది.దీంతో సమస్య గుర్తించడానికి అధికారులు అధునాతన రోబోటిక్ కెమెరా తెప్పియడం జరిగింది. పైపును బ్రేక్ చేసి మిషన్ ను. పంపడంతో పుతిలి బౌలి మెట్రో స్టేషన్ మధ్యల డివైడర్ కింది భాగంలో సుమారు 100 సంవత్సరాల నాటి పైపులైనుకు ఏర్పడిన రంధ్రాలను గుర్తించారు. ఈ లైను నాలా పైభాగం నుండి వెళ్తుదండంతో పూర్తిగా తుప్పు రావడం జరిగింది. దీంతో తాగునీరు వృధాగా నాలాలోకి పోతుండడాన్ని గుర్తించారు. అధికారులు పూర్తి సమయం కేటాయించి 14 ఇంచుల కొత్త పైపు తీసుకువచ్చి రీప్లేస్మెంట్ చేశారు. పైపు జాయింట్ తర్వాత గురువారం గౌలిగూడ ప్రాంతానికి తాగునీరు యధావిధిగా సరఫరా అవ్వడం జరిగింది. అధికారులు, ప్రజల సహకారంతోనే తీవ్రమైన సమస్యను విజయవంతంగా పరిష్కరించామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గత మూడు రోజులుగా రాత్రి, పగలు జలమండలి సీజీఎం ప్రభు, జిఎం జాన్ షరీఫ్, డీజీఎం దిలీప్, మేనేజర్ సాయి మాలిక్, కాంట్రాక్టర్ శ్రీకాంత్ యాదయ్యలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజసింగ్ నిరంతరము అధికారులతో చర్చిస్తూ త్వరగా పరిష్కారమయ్యేలా చూశారని అన్నారు. స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ పర్యవేక్షణలో ప్రజలకు తాగునీరు అందడంతో అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## నాయకత్వంపై బురదజల్లే ప్రయత్నం

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. అందులో భాగంగానే ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసులోని చార్జిషీటులో చేర్చిందని ఆరోపించారు.అందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి గురువారం హాజరయ్యానని వెల్లడించారు.ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులతో కలిసి కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన ప్రకటించామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందన్నారు.కాంగ్రెస్ కు ప్రజాదరణ పెరుగుతుండడం ఓర్వలేక తమ అగ్ర నాయకత్వంపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఎన్డీఏ ప్రభుత్వం తమ నాయకులను లక్ష్యంగా చేసుకొని కుట్రలు పన్నితే దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.సోనియా గాంధీ,రాహుల్ గాంధీలపై బురదజల్లే ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నీలిమతో పాటు సనత్ నగర్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలున్నట్లు తెలిపారు.

## నగర గ్రంథాలయ కార్యదర్శిని కలిసి సమస్యలను వివరించిన టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీల ఆదేశాలమేరకు గురువారం టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్‌కుమార్,జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్‌ల ప్రతినిధి బృందం ప్రత్యేకంగా నగర గ్రంథాలయ సంస్థ సెక్రెటరి పద్మనుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి.సుఖేష్‌కుమార్‌కు సంబంధించిన విషయంపై,ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలను సిటీ సెక్రెటరికి విన్నవించారు. అందుకు నగర కార్యదర్శి సానుకూలంగా స్పందించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. నగర కార్యదర్శిని కల్సిన వారిలో బి. శంకర్, వైదిక్,ముఖీమ్, వరప్రసాద్, మహేందర్, సత్యనారాయణ, సాహితి, శ్రీదేవి, రాంరెడ్డి,శేఖర్, రమేష్,రతన్, సాయి,సూర్య,శివ తదితరులు ఉన్నారు.



సీతాఫల్ మండి డివిజన్ మధురా నగర్ కాలనీ లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 23న నిర్వహించే అమ్మవారి కళ్యానోత్సవమ్ లో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆలయ చైర్మన్. గుర్రం పవన్ గౌడ్ మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేదారు ఈ. కార్యక్రమం లో ఆలయ సభ్యులు శగాబండి ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, tata స్కై శ్రీనివాస్ శైలందర్ లు.పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయం : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే




దుండిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగోట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చలో వరంగల్ సభ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారుమయంగా మార్చారని అన్నారు. స్వల్ప ఓటు శాతంతో మనం అధికారాన్ని కోల్పోయినా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారని అన్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరిందన్నారు. చలో వరంగల్ పేరుతో పార్టీ నిర్వహిస్తున్న 25వ రజోత్సవ వేడుకల కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత క్యాడర్ సత్తాని తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వారి సంఖ్యలో బయలుదేరి వెళ్లాలని సూచించారు. పార్టీకి వెన్నెముకైనా కార్యకర్తలు రాబోయే రోజుల్లో స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. అంతకముందు తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి.సి కులాలు దండు కట్టాలి

▶▶ దోపిడీ వర్గాల రాజ్యాలను కూల్చాలి ▶▶ బి.సి జన చైతన్య వేదిక

జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశంలో అధిపత్య కులాల దోపిడి రాజ్యాలను, పార్టీలను కూల్చాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో జరిగిన బిసి కులాల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని దేశంలో ఉన్న అన్ని పార్టీలు ఒకే గొడుగు కింద పని చేస్తున్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కూడా 90 శాతం మంది ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, రాజకీయ రంగాలలో వెనెకబడి ఉన్నారన్నారు. దీనికి ప్రధాన కారణం 90 శాతం ఉన్న ప్రజలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. అణగారిన వర్గాల ప్రజల మధ్య ఐక్యత లేకుండా అధిపత్య వర్గాల వారు నిరంతరం ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అగ్రకులాల నాయకత్వంలో పని చేస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాధికారం కోసం రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలు దండు కట్టాలని ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి జన చైతన్య వేదిక రాష్ట్ర యువత అధ్యక్షుడు బోయిన మహేష్ యాదవ్, బిసి జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు అంకం గోపాల్ యాదవ్, ఆంజనేయులు, మాసయ్య, నాగేష్, రమేష్, వీరాంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో...

## కొండాపూర్ లో బిజెపి నాయకులు గావ్ చలో బస్తి చలో



కొండాపూర్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, బంజారా బస్తి, రాజీవ్ నగర్ కాలనీ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఇంచార్జి రవి కుమార్ యాదవ్, డివిజన్ ఇంచార్జిలు నరసింహ చారి,అజిత్ సేనాపతి, ఆంజనేయులు సాగర్, అరవింద్, పద్మ తో గావ్ చలో -బస్తి చలో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అంజయ్య నగర్ లో ఉన్నటు వంటి స్మశాన వాటికను సందర్శించి ఈ స్మశాన వాటిక ఎందుకు అభివృద్ధికి నోచుకుంటలేదో స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని కోరారు.చెత్తాచెదారం, డ్రైనేజీ దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ వెంటనే స్థానిక జోనల్ కమి షనర్ తగు చర్య తీసుకోవాలని కోరారు, అనంతరం కార్యక్రమంలో భాగం గా బూత్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటిపై జెండా ఆవిష్కరణ కార్య క్రమంలో పాల్గొని దేవాలయాల శుద్ధి, అంగన్వాడి సెంటర్ల సందర్శించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు అనునిత్యం ప్రజల్లో ఉన్న రాష్ట్ర పార్టీ ఇచ్చిన విధివి ధానాలను ,కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ స్థానిక సమస్యలపై అను నిత్యం పోరాటం కొనసాగిస్తావని ఈ సంద ర్భంగా రవికుమార్ యాదవ్ తెలి పారు.ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్ రెడ్డి, రవి నాయక్ మన్యంకొండ సాగర్, విజేందర్,సంతోష్,అశోక్,చందు,ఆత్మారాం, ఓం ప్రకాష్, బన్సీలాల్, కిషన్ జి ,రేఖ , సరోజ రెడ్డి, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురంలో ఏప్రిల్ 18 నుంచి 21 వరకు ఆర్టిస్ట్రీ – బ్రాండెడ్ జ్యువెల్లరీ షో

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమలబార్ గోల్ట్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షో రూమ్‌లో ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువెల్లరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన జరుగనుంది. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శించనున్నారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యంతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మతకి నిదర్శనంగా నిలుస్తూ ఈ షో యొక్క సందేశం ఆర్ట్ ఇన్ ఎవిరీ జ్యువెల్ ని బలపరుస్థాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆర్టిస్ట్రీ షో ని గురువారం సాయంత్రం వనస్థలిపురం బలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్‌లో పలువురు ప్రముఖులు హాజరై ప్రారంభించారు. ఆర్టిస్ట్రీ షో లో ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం మైన్ ధృవీకరించిన వజ్రాభరణాలు, వివాహం, పార్టీ సంబంధాల కోసం ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి ప్రెష్యా జాతిరత్నాభరణాల సముదాయం ఎత్నిక్స్ హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు, జోల్ అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి. డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్లెట్ పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురంలో ఏప్రిల్ 18 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ ఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులు పొందవచ్చని తెలిపారు. బంగారు ఆభరణాల తరుగు ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, రత్నాభరణాలు ఆన్ కట్ ఆభరణాల తరుగు ఛార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 25 శాతం తగ్గింపు పొందవచ్చిని చెప్పారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరవు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శకత ధరల పట్టి, ఆభరణాలకు జీవిత కాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారానికి వంద శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై వంద శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్‌యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్లు నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాల బై బ్యాక్ గ్యారంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

# ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని జీతేపీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుకు రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు అని, ఇక్కడ జరిగే ఉర్సు వేడుకల్లో కులమతాలకతీతంగా అందరూ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, మస్జిద్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలీమ్, చంద్రగిరి సతీష్, నాయకులు ప్రవీణ్ గౌడ్, సలీం ఖాన్, మస్జీద్ కమిటీ అధ్యక్షులు మీర్ ఫరూక్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ అక్బర్, మహమ్మద్ ఖాజా పాషా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈడి కార్యాలయం ముందు ధర్నా



హైదరాబాద్,మేజర్ న్యూస్ నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ వి హనుమంతరావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ పి విజయ రెడ్డి , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, మైనార్టీ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వమతాల సమ్మేళనానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు



గాజులరామారం మేజర్ న్యూస్ : సర్వమతాల సమ్మేళనానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 125 గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ – 2 లోని సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, వాహిద్, అజయ్ గుప్తా, సాయిబాబా, మసూద్, సురేష్, జునైద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, దర్గా కమిటీ సభ్యులు రసూల్ భాయ్, మౌలానా, శంషీర్, ఫరీద్, మామూ తదితరులు పాల్గొన్నారు.

## పులిపాటి ఉమా దేవి కన్నుమూత



చార్మినార్, మేజర్ న్యూస్:టీ పీసీసీ ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్,, బహదూర్పురా నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిటీ చేసిన పులిపాటి రాజేశ్ కుమార్ మాతృమూర్తి పులిపాటి ఉమా దేవి మరణించారు. ఎంఎన్ జే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పులిపాటి ఉమా దేవి కన్నుమూశారు. పులిపాటి ఉమాదేవి మరణం పట్ల బహదూర్ పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటించారు. పులిపాటి రాజేశ్ కుమార్ కు తమ సానుభూతి తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం పురానా పూల్ లోని హిందూ స్మశాన వాటికలో అంత:క్రియలు నిర్వహించనున్నారు.

## శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఆలయ ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం



కాప్రా, మేజర్ న్యూస్ : శ్రీలక్ష్మి చెన్నకేశవ ఆలయ ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్కార కార్యక్రమం గురువారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల తో కలసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ధర్మకర్తలుగా పొట్టు బాబురావు,పడమటి మల్లారెడ్డి,గుడ్డి సత్యనారాయణ,ఉప్పల వినోద్ కుమార్,ఓర్ల శ్రీధర్ రెడ్డి,పబతి నరేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమం లో దేవాలయ ఈ వో కృష్ణమాచారి,ఇన్స్పెక్టర్ ప్రణీత్ ,కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,నాయకులు, నాగ శేషు,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి , పావని రెడ్డి,అంజి రెడ్డి,కాశెట్టి ప్రసాద్, పెద్ది నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్,భూపాల్ రెడ్డి , అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండీఆర్, టీబీ రోగులకు ఆహార బుట్టల పంపిణీ



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఎండీఆర్, టీబీ రోగులకు ఆహార బుట్టలను పంపిణీ చేశారు. ప్లాన్ ఇండియా బృందం విరాళంగా ఇచ్చిన ఈ ఆహార బుట్టలను చార్మినార్, జంగంమెట్ ఏరియాలలో తెలంగాణ రాష్ట్ర టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, హైదరాబాద్ జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ డి. చలా దేవి, చార్మినార్ టీయూ వైద్య అధికారి డాక్టర్ జి. సుష్మా రావు, టీయూ జంగంమెట్ వైద్య అధికారి డాక్టర్ సమ్మయ్య బాను, టీబీ విభాగం వైద్య అధికారి డాక్టర్ రోహన్ సింగ్, వారి సంబంధిత సిబ్బందితోట పాటు ప్లాన్ ఇండియా స్వచ్చంద సంస్థ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.

## అక్షయ తృతీయ ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

### అడ్వాన్స్ బుకింగ్‌లతో ఉచితంగా వెండి నాణెం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతి గాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను సగర్వంగా ప్రకటించింది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాల తరుగు ఛార్జీలపై25 శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ అండ్ ఆన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు ఛార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం తగ్గింపు అందిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చుడానికి అడ్వాన్స్ బుకింగ్‌లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోందన అందిస్తోందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులు తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10 శాతం చెల్లించి తమ తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చుని, బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చున్నారు. బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ దర ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానినే తుది ధరగా నిర్ణయిస్తామని, తద్వారా వినియోగదారులకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుందని (షరతులు వర్తిస్తాయి ) తెలిపారు. ఈ పండుగ ఆఫర్ల విషయంపై మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి ఆహ్మద్ మాట్లాడుతూ శ్రేయస్సు, కొత్త ఆరంభాల శుభదినంగా అక్షయ తృతీయ పర్వదినం అపారమైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉందని, సాటిలేని విలువ కాలాతీత డిజైన్లను అందించడం ద్వారా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వద్ద మా కస్టమర్లకు ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు.

## తాజ్ దక్కన్‌లో వైభవంగా స్త్రీ సమ్మిట్ 2.0 2025 మూడవ సెక్షన్ కార్యక్రమం-పలువురు ప్రముఖుల హాజరు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో నగర పోలీస్ కమీషనర్,చైర్మన్ సి.వి. ఆనంద్ ఆధ్యక్షతన అస్సెలరేట్ యాక్షన ఫర్ ఉమెన్ ఏంపవర్‌మెంట్ స్త్రీ సమ్మిట్ 2.0 2025 మూడవ సెక్షన్ సమావేశం కార్యక్రమం అతివైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిలుగా నీతి అయోగ్ గవర్నన్స్ అండ్ రిసెర్చ్ లా డివిజన్ సీనియర స్పెషలిస్ట్ బానుశ్రీ వెలపండియన్, హెచ్.సి.ఎస్.సి. ప్రధాన కార్యదర్శి సి. శేఖర్‌రెడ్డి,ఉమెన్ సెఫ్ట్ వింగ్ డి.సి.పి. డా. లావణ్య, ఎన్.డి.టి.వి.ఏగ్జిక్యూటీవ్ ఏడిటర్ ఉమా సుధీర్,ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకురాలు సునీత కృష్ణన్, జాయింట్ సి.పి. పరిమళ హానా నూతన్, సైచియాట్రిస్ట్ డా. పూర్ణిమ,ప్యాక్టలీ ఫైండర్ రాకేస్ దుబ్బుదు పాక్స్ మండల పార్ట్నర పూర్ణిమ క్రాంతి,డైరెక్టర్ వెస్లీ,డా. చారు వల్లిఖన్నా,డి.సి.పి. డా. లావణ్య, చైతన్య గొర్రెపాటి డి.ఈ.షా,గీతా గట,సరిగచేతనా జైన్,డా. సమతా తుల్లా, శ్రీదేవి జాస్తీ,డా.చేతన్ మజ్జీగ,డా.విజయ్‌కుమార్, సి.బాడా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

**-మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి**



అమీర్ పేట,మేజర్ న్యూస్: బిఆర్ఎస్ రజతోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 27న జరిగే ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి పిలుపునిచ్చారు.ఈ మేరకు డివిజన్ నాయకులు,కార్యకర్తలతో సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు.సమావేశంలో శేషుకుమారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాకారమే ధ్యేయంగా టిఆర్ఎస్ అవతరించిందన్నారు. స్వరాష్ట్ర సాకారం తరువాత పార్టీ అధినేత,ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణకు బాటలు వేసిందన్నారు.నేటికి కూడా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తోందన్నారు.అటువంటి పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్న సందర్భంగా 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు.బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి వరంగల్ లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్, నాయకులు దాడి ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, సంపత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలిక అదృశ్యం

సనత్ నగర్,మేజర్ న్యూస్: ఓ బాలిక అదృశ్యమైన సంఘటన సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రగడ్డ ప్రేమ్ నగర్ కు చెందిన శృతి అనే బాలిక (17)బుధవారం ఉదయం పెద్దమ్మ ఇంటికి వెళుతున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది.అయితే తరువాత ఇంటికి తిరిగి రాలేదు.దీంతో బాలిక కుటుంబ సభ్యులు సనత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హరీశ్ తెలిపారు.బాలిక ఆచూకీ తెలిసిన వారు 8331013246,8712567916, 9490617132 ఫోన్ నెంబర్లలో కానీ,సనత్ నగర్ పోలీసు స్టేషనులో కానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఈ.డి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:బీజేపీ, నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ గురువారం టిపిసిసి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈడి కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క,ఏఐసీసీ నాయకులు, రాష్ట్రమంత్రుల తో కలిసి నిరసన మరియు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్య దర్శి పి విజయ రెడ్డి . కార్యక్రమంలో ఎం.పీ లు, మాజీ ఎం.పీ లు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్సూరాబాద్‌లో గావ్ చలో, బస్తీ చలో





హయత్ నగర్, మేజర్ న్యూస్ః భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో బీజేపీ పిలుపుమేరకు మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీశ్ రెడ్డి నేతృత్వంలో గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, కళ్లెం రవీందర్ రెడ్డి, తడకమల్ల విజయ్ కుమార్ కార్యకర్తలతో కలిసి పలు సేవా కార్యక్రమాలు చేశారు. మన్సూరాబాద్ గాలిపోచమ్మ టెంపుల్ శుభ్రం చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాంగణంలో ఇంకుడు గుంత పునరుద్ధరణ పనులు చేపట్టారు. మన్సూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. బైక్ ర్యాలీ చేపట్టి బీజేపీ పతాక ఆవిష్కరణ, కరసేవకులను సన్మానించారు. మన్సూరాబాద్ దళితవాడలో, దళిత మహిళ కుటుంబాన్ని సన్మానించి వారి ఇంటి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పితృకార్యాల నిర్వహణకు బ్రాహ్మణులు కావాలి

### బ్రాహ్మణ వెల్ఫేర్ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం సమావేశం గాయత్రిభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యకలాపాలు, గాయత్రిభవన్‌లో జరిగే కార్యక్రమాల గురించి చర్చించిన అసోసియేషన్ ప్రతినిధులు పితృకార్యక్రమాలు నిర్వహించేందుకు మంత్ర చెప్పేందుకు వనస్థలిపురం ప్రాంతంలో నివసించే బ్రాహ్మణులు కావాలన్నారు. దీని కోసం వనస్థలిపురం ప్రాంతంలో నివసించే బ్రాహ్మణులు కావాలని పూర్తి వివరాల కోసం సచివాలయనగర్ గాయత్రిభవన్‌లో సంప్రదించాలని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణలు తెలిపారు. వివరాలకు 7799879722 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని వారు వివరించారు.

# ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారు : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదును ఖండిస్తూ నిరసిసగా హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం, టీపీసీసీ టీపీపీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ధర్నాలో పాల్గొని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై పెరుగుతున్న ఆరాధన చూడలేక, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక పార్టీ అగ్రనాయకులపై కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ సభ్యులు, ఎన్ఎస్యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాల జీవితం గొప్ప అనుభవాన్ని అందిస్తుంది

## 5వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఒక విద్యార్థి యొక్క పాఠశాల జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకై ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వారి పాఠశాల అనుభవాన్ని గుర్తుంచుకోవడానికి వారి భవిష్యత్తు ప్రయాణంలో శుభాకాంక్షలు తెలియజేయడానికి ఒక అవకాశం. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ కలిసి ఒక అద్భుతమైన అనుభవాన్ని సృష్టించడానికి సహాయపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు.



తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులు దేవదాస్, అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయం తొలి వీసీ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ : సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్‌ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాబ్సిగూడ లో సన్మానించారు.
హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు. అంతేగాక నేషనల్ అసెసమెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్)కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగాను పనిచేశారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్ శ్రీనివాస్ కు పలువురు అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ , బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి : కొమిరిశెట్టి సాయిబాబా



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి.. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందించి రాష్ట్రానికి దేశంలోనే నెంబర్ వన్‌గా గుర్తింపు తెచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభనుపెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ఏరియా మెంబర్లు, గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈడి పేరుతో రాజకీయ కక్ష సాధింపు : నర్సారెడ్డి భూపతిరెడ్డి




దుండిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీపై బిజెపి, నరేంద్ర మోడీ ఈడి పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గురువారం ఈ ధోరణిని నిరసిస్తూ హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ కక్ష పూరిత రాకీయాలు శృతి మించాయని, రానున్న ఎన్నికల్లో చరమ గీతం తప్పదని అన్నారు.

## భారాస రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- రవీందర్ యాదవ్ కు సూచించిన కేటీఆర్**

**- తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను కలిసిన రవీందర్ యాదవ్**



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నుంచి భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలను తీసుకురావాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కు సూచించారు. గురువారం తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నుంచి పార్టీ సభను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరిని తీసుకురావాలని సూచించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లుగా రవీందర్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలిపారు. ఇప్పటికే పలు సమావేశాలను నిర్వహించామని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. శేరిలింగంపల్లి గులాబీ దండును చూపిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం పని చేసే పార్టీ భారాస అని, ప్రత్యేక రాష్ట్రంను సాధించి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని రవీందర్ యాదవ్ అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నుంచి ప్రజలు తరలి రావాలన్నారు. ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ముందుండాలని ప్రత్యేకంగా రవీందర్ యాదవ్ కోరారు.

## గుడ్ ఫ్రైడే ను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**– క్యాథలిక్ రెడ్డిసంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు బాల్‌రెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 17): మానవాళి పాపాల కొరకు తన ప్రాణాలను ఫణంగా పెట్టిన ఏసుక్రీస్తు సిలువపై వ్రేలాడదీసిన రోజైన గుడ్ ఫ్రైడేను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని క్యాథలిక్ రెడ్డిసంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు బాల్‌రెడ్డి కోరారు. యేసుక్రీస్తు చూపిన మార్గాలైన ప్రేమ, సహనం, శాంతి, క్షమ అలవర్చుకుంటే సమాజంలో ఎలాంటి అశాంతికి ఆస్కారం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మాడ్గుల మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి నివాసంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో క్యాథలిక్ రెడ్డిసంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు బాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రపంచ మానవాళి శాంతి, సౌభాగ్యాలను కాంక్షించి యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని కోరారు.